బక్కి వెంకటయ్యకు శుభాకాంక్షల వెల్లువ



బక్కి వెంకటయ్యకు బర్త్‌డే శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు తన్నీరు హరీశ్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, ఏప్రిల్ 20: దుబ్బాక మండలం పోతారంలోని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి స్వగృహంలో శనివారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే సమక్షంలో కేక్ కట్ చేయించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్, బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రావు, రాజమౌళి, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

బక్కి వెంకటయ్యకు శుభాకాంక్షలు

మిరుదొడ్డి, ఏప్రిల్ 20: ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పుట్టినరోజును పురస్కరించుకొని శనివారం బీఆర్ఎస్ మిరుదొడ్డి మండల నాయకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తుమ్మల బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్లు వల్లాల సత్యనారాయణ, నంట బాపురెడ్డి, నాయకులు సూకురి లింగం, కాస కిష్టయ్య, మల్లేశం, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులకు పరామర్శ

రాజయ్య కుటుంబీకులను పరామర్శిస్తున్న హరీశ్‌రావు, కొత్త ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, ఏప్రిల్ 20: ఇటీవల మృతి చెందిన బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను శనివారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, దుబ్బాక మ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పరామర్శించారు. గంభీర్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బీమా సేన తండ్రి రాజయ్య మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. అదే గ్రామంలో మృతిచెందిన రాజశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, నేతలు రాజమౌళి, సతీశ్‌రెడ్డి, శ్రీనివాస్ ఉన్నారు.

బీసీ సమన్వయకర్తగా శ్రీనివాస్‌గౌడ్

మెదక్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ బీసీ సమన్వయకర్తగా దౌల్తాబాద్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్‌ను నియమించినట్లు దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి సన్మానించారు.

రైతులను మోసం చేసిన కాంగ్రెస్

బెక్కల్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- క్యామ మల్లేశ్‌ను పార్లమెంట్‌కు పంపాలి
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 20: ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ధూళిమిట్ట మండలంలోని కూటిగల్, రెడ్యానాయక్‌తండా, హనుమతండా, కొండాపూర్, బెక్కల్, తోర్నాల, లింగాపూర్, జాలపల్లి, ధూళిమిట్ట గ్రామాల్లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ సర్కారు అమలు చేసిన పథకాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేసి రూ. 2లక్షలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం ఆఉసే ఎత్తడం లేదన్నారు. నియోజకవర్గంలోని నిరుపేదలకు తమ నీలిమా దవాఖానలో ఉచితంగా వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంద యాదగిరి, ఎంపీటీసీలు ఆకుల యాదగిరి, గూళ్ల సత్యకళాఆనందం, మాజీ జడ్పీటీసీ నాచగోని పద్మావెంకట్‌గౌడ్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ బండి చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ నలుగొప్పుల రేణుకారాములు, మాజీ సర్పంచ్‌లు దుబ్బుడు దీపికావేణుగోపాల్‌రెడ్డి, చొప్పరి వరలక్ష్మిసాగర్, రాజమ్మ, జాటోత్ రేణుకాఖల్‌రామ్, దోమ బాలమణి బాలకృష్ణ, కనకయ్య, రాజమల్లయ్య, కంకణాల శ్రీనివాస్, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు అరుణ, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు సాయిలు, బీఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు 'కేసీఆర్' ప్రతిమ అందజేత

ఎమ్మెల్యేకు ప్రతిమను అందజేస్తున్న పావని

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 20: ధూళిమిట్ట మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బడుగు సాయిలు కూతురు బడుగు పావని మాజీ సీఎం కేసీఆర్ ప్రతిమను జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ప్రతిమను అందజేసిన పావనిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 20: మూడు నెలలుగా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లోని తొమ్మిది పీఎస్‌ల పరిధిలో 30 దొంగతనాలు, సిరిసిల్ల జిల్లా పరిధిలోని మూడు పీఎస్‌ల పరిధిలో 8 దొంగతనాలు మొత్తం 38 వరుస దొంగతనాలకు పాల్పడిన ఐదుగురు సభ్యుల ముఠాలో నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సిద్దిపేట సీపీ బి.అనురాధ తెలిపారు. ఈ మేరకు సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. మూడు నెలల నుంచి తాళం వేసిన ఇండ్లను లక్ష్యంగా పెట్టుకొని వరుస దొంగతనాలకు పాల్పడ్డారని, ప్రత్యేక పోలీస్ బృందాలు ఏర్పాటు చేసి నిందితులను పట్టుకున్నట్లుల తెలిపారు. నిందితుల నుంచి 40.6 తులాల బంగారం, 55 తులాల వెండి, 4 ద్విచక్ర వాహనాలు, 2 ఇనుప రాడ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.33 లక్షల 50 వేల వరకు ఉంటుందన్నారు. నిందితులు సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం బీబ్యా నాయక్‌తండాకు చెందిన రాథోడ్ నగేశ్, జాదవ్ బలరామ్, జాదవ్ పుండలీక్, కేతావత్ రాజు, జాదవ్ జైరామ్‌లుగా గుర్తించామని తెలిపారు. వీరిపై గతంలో కూడా అనేక కేసులు నమోదైనట్లు తెలిపారు. వరుస దొంగతనాల కేసును ఛేదించిన ప్రత్యేక బృందాన్ని సీపీ నగదు రివార్డుతో సత్కరించారు.

24 నుంచి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

చేర్యాల, ఏప్రిల్ 20 : మండలంలోని ఆకునూరులో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు రాజరాజేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలతో పాటు శ్రీ గణేశ, శ్రీరాజేశ్వరీ దేవి, శ్రీ రాజేశ్వరస్వామి, నందీశ్వర, నాగదేవత, శిఖర కలశ ప్రతష్ఠాపన మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

కొమురవెల్లి, ఏప్రిల్ 20: అసెంబ్లీ ఎన్నికల్లో సాధ్యం కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో బుద్ధిచెప్పాలని బీజేపీ సీనియర్ నాయకుడు గన్నెబోయిన శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రసూలాబాద్‌లో బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుందన్నారు. దుంబాల శివకుమార్, మెరుగు హరికృష్ణ, పచ్చిమండ్ల అనిల్, సురేశ్ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం..రైతులు ఆగమాగం

అక్కన్నపేట: రామవరంలో కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం

దుబ్బాక: దుబ్బాక మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసి ముద్దగా మారిన ధాన్యం
- నీటిలో కొట్టుకుపోయిన వడ్లు
- నేలరాలిన మామిడి

సిద్దిపేటరూరల్, ఏప్రిల్ 20: సిద్దిపేట రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం కురిసిన వర్షానికి ఐకేపీ కేంద్రాల్లోని వడ్లు తడిసిముద్దయ్యాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు రెండు, మూడుసార్లు ఉరుములతో కూడిన వర్షానికి ధాన్యం నీటిలో కొట్టుకుపోయాయి. దీంతో అప్రమత్తమైన రైతులు టార్పాలిన్ కవర్లు కప్పినా ధాన్యం వర్షపునీటికి తడిసింది. రాఘవాపూర్‌లో ఇంద్రగూడెం, పుల్లూరు, చిన్నగుండవెల్లి తదితర కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయాయి.

చేర్యాలలో మోస్తరు వర్షం

చేర్యాల, ఏప్రిల్ 20 : చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వర్షం కురిసింది. చేర్యాల మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆకునూరు, రాంపూర్, మాసిరెడ్డిపల్లి, దొమ్మాట, ముస్త్యాల, కొమురవెల్లి మండలంలోని లెనిన్‌నగర్, మద్దూరు మండల కేంద్రంతో పాటు నర్సాయపల్లి, గాగిళ్లాపూర్, వల్లంపట్ల, ధూళిమిట్ట మండల కేంద్రంతో పాటు బైరాన్‌పల్లి, బెక్కల్, కూటిగల్, కొండాపూర్, తోర్నాల గ్రామాల్లో మోస్తరు వర్షం కురిసింది. ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. కోతకు వచ్చిన వరి పంట దెబ్బతినగా, మామిడి తోటల్లో కాయలు రాలిపోయాయి.

దుబ్బాకలో ..

దుబ్బాక, ఏప్రిల్ 20: దుబ్బాకలో రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. వందల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి తడిసి ముద్దగా మారింది. తడిసిన ధాన్యాన్ని ఆరబోసేందుకు రైతులు ఇబ్బందులు పడ్డారు. మరి కొందరి రైతుల ధాన్యం వర్షపునీటిలో కొట్టుకుపోయింది.

హుస్నాబాద్‌లో చిరుజల్లులు

హుస్నాబాద్, ఏప్రిల్ 20: హుస్నాబాద్ పట్టణంతో పాటు చుట్టుపక్కల మండలాల్లో ఉరుములతో కూడిన చిరుజల్లులు పడ్డాయి. కల్లాల్లోని ధాన్యంతో పాటు పలు కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం స్వలంగా తడిసిపోయింది.

అపార నష్టం....

హుస్నాబాద్‌రూరల్/ అక్కన్నపేట,ఏప్రిల్ 20: అకాల వర్షంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్, వంగరామయ్యపల్లి, భల్లూనాయక్‌తండా, జిల్లెలగడ్డ, పోతారం(ఎస్), అక్కన్నపేట మండలంలోని రామవరం, గౌరవెల్లి, గండిపల్లి, పోతారం(జే), ధర్మారం, తుర్కవానికుంట గ్రామాల పరిధిలో మామిడి తోటలు దెబ్బతిని కాయలు నేలరాలాయి. ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిచిపోయింది.

హుస్నాబాద్‌రూరల్: మీర్జాపూర్‌లో రాలిన మామిడి కాయలను చూపుతున్న రైతులు

హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో ...

మద్దూరు మండలం గాగిళ్లాపూర్‌లో దెబ్బతిన్న వరిపొలం

సిద్దిపేటరూరల్: తడిసిన ధాన్యాన్ని ఆరబెడుతున్న రైతు ఎల్లయ్య

మెదక్‌లో ఎగిరేది గులాబీ జెండానే

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నంగునూరు, ఏప్రిల్ 20: పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ స్థానంలో గులాబీ జెండా రెపరెపలాడటం ఖాయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనగానే లింగంగౌడ్, మాజీ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని సిద్దన్నపేటలో వారు విలేకరులతో మాట్లాడారు. సిద్దిపేటను దేశంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే హరీశ్‌రావు పై బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. హరీశ్‌రావు పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఆయిల్‌పామ్ తప్పా ఏమి అభివృద్ధి జరిగింది అని మాట్లాడిన రఘునందన్‌రావు ప్రతి ఎన్నికల్లో ప్రత్యర్థులపై ఆరోపణలు చేయడం తప్ప ఆయన చేసిందేమీలేదన్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు కృషి ఫలితంగానే నంగునూరు పెద్దవాగుపై 14 కిలోమీటర్ల మేర తొమ్మిది చెక్‌డ్యాములు నిర్మించి గోదావరి జలాలతో నింపారన్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన నాయకులు

సిద్దన్నపేట, ఆరేపల్లి ఖాతా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను టీఆర్ఎస్ నాయకులు సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాగుల సారయ్య, ఎడ్ల సోమిరెడ్డి, పీఏసీఎస్ వైర్మన్ కోల రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ తిరుపతి, నాయకులు కమలాకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శనిగరం బాబు, మల్లేశం పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్లు, రెన్యువల్స్ చేయించుకోవాలి

సిద్దిపేట కమాన్, ఏప్రిల్ 20: ప్రైవేట్ దవాఖానల యాజమాన్యాలు రిజిస్ట్రేషన్, రెన్యువల్స్ సకాలంలో చేయించుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్ సూచించారు. శనివారం సిద్దిపేట ఐఎంఏహాల్‌లో ప్రైవేట్ దవాఖానల వైద్యులు, యజమాన్యాలు, మేనేజ్‌మెంట్ డైరెక్టర్లకు ఓరియంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రజిని పీవో ఎంహెచ్ఎన్ పీపీటీ ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా వైద్యాధికారి మాట్లాడారు. రిజిస్ట్రేషన్ గడువు తేదీకి మూడు నెలల ముందు రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ధరల పట్టికను తప్పకుండా ఏర్పాటు చేయాలన్నారు. దవాఖానల రిజిస్ట్రేషన్ గడువు పూర్తయిన తర్వాత రెన్యువల్ చేయించుకోకుండా నడిపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ భాస్కర్‌రావు,సెక్రటరీ డాక్టర్ రజినీకాంత్, స్టేట్ ఐఎంఏ సభ్యుడు డాక్టర్ సముద్రాల శ్రీనివాస్, తానా ప్రెసిడెంట్ డాక్టర్ వీవీరావు, డాక్టర్ శ్రీనివాస్, ప్రభాకర్, ప్రోగ్రాం ఆఫీసర్లు రజిని, విజయరాణి, శ్రీకాంత్, రవీందర్‌రెడ్డి, ఏవో నవీన్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులకు ఇబ్బందులు

సిద్దిపేట మార్కెట్ యార్డ్‌లో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట, ఏప్రిల్ 20: ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకుడు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు టీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వారం రోజుల క్రితం తీసుకొచ్చిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేయలేదని, దీనికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసిందన్నారు. మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధర్పల్లి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

మంత్రి పొన్నంకు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీపీ మానస తదితరులు

హుస్నాబాద్, ఏప్రిల్ 20: షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ లకావత్ మానస, వైస్ ఎంపీపీ దేవసాని నిర్మలతో పాటు పలువురు ఎంపీటీసీలు కరీంనగర్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. హుస్నాబాద్ పట్టణంలోని కరీంనగర్ రోడ్డులో గల మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని కరీంనగర్ రోడ్డు వైపు ఖాళీ స్థలం ఉన్నదని, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తే మండల పరిషత్‌కు అదనపు ఆదాయం సమకూరుతుందని వారు మంత్రికి విన్నవించారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని, ఎన్నికల కోడ్ ముగియగానే నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ఎంపీటీసీ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, జయలక్ష్మి, పిట్టల శ్రావణి, మాజీ సర్పంచ్ బత్తిని సాయిలు ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 20 : విధి నిర్వహణలో అలసత్వం వహించే అధికారులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని సిద్దిపేట సీపీ బి.అనురాధ హెచ్చరించారు. శనివారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్‌లో పెండింగ్ కేసులు, ఎన్నికల ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మేరకు పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి ఏసీపీ, సీఐ, ఎస్సైలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, జూదం తదితర వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఉక్కుపాదంతో అణిచివేయాలన్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించాలన్నారు. ఇసుక అక్రమ రవాణాను ఉక్కుపాదంతో అణిచివేయాలన్నారు. అనంతరం ఈ నెల 17వ తేదీన బావిలోకి దిగి శవాన్ని బయటకు తీసుకువచ్చిన టూ టౌన్ ఏఎస్సై ఉమా రెడ్డిని సీపీ అనురాధ శాలువాతో సన్మానించి రివార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి, ఏసీపీలు మధు, పురుషోత్తంరెడ్డి, సతీశ్, శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మద్దూరులో 'హన్‌మాన్' హోమం

పూర్ణాహుతిలో పాల్గొన్న హన్‌మాన్ స్వాములు

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్20: మద్దూరు మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాముల ఆధ్వర్యంలో అర్చకుడు పానుగంటి తిరుపతయ్య వైదిక నిర్వహణలో హన్‌మాన్ హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని జరిపించారు. ఆలయంలో ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. హన్‌మాన్ స్వాముల భజనలతో ఆలయం మార్మోగింది.

పటిష్ట బందోబస్తు మధ్య భద్రపర్చాలి

ఈవీఎంల పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 20 : లోక్ సభ ఎన్నికల్లో ఉపయోగించేందుకు ఆయా నియోజకవర్గాలకు కేటాయించిన ఈవీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌ల్లో పటిష్ట బందోబస్తు మధ్య భద్రపర్చాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌లో జిల్లాలోని నలుగురు ఏఆర్‌వోలకు కలెక్టర్ ఆధ్వర్యంలో ఈవీఎంలను పంపిణీ చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని సిద్దిపేట ఏఆర్‌వోకు 341 బ్యాలెన్సింగ్ యూనిట్లు, 341 కంట్రోల్ యూనిట్లు, 382 వీవీ ప్యాట్లు, దుబ్బాక ఏఆర్‌వోకు 316 బ్యాలెన్సింగ్ యూనిట్లు, 316 కంట్రోల్ యూనిట్లు, 354 వీవీ ప్యాట్లు, గజ్వేల్ ఏఆర్‌వోకు 402 బ్యాలెన్సింగ్ యూనిట్లు, 402 కంట్రోల్ యూనిట్లు, 450 వీవీ ప్యాట్ యంత్రాలు, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని హుస్నాబాద్ ఏఆర్‌వోకు 380 బ్యాలెన్సింగ్ యూనిట్లు, 380 కంట్రోల్ యూనిట్లు, 425 వీవీ ప్యాట్లను పంపిణీ చేశారు. జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి గరీమాఅగర్వాల్, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నాప్ కేసును ఛేదించిన పోలీసులు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 20: సిద్దిపేట జిల్లా మర్కూక్ పీఎస్ పరిధిలో శుక్రవారం జరిగిన ఓ కిడ్నాప్ కేసును మూడు గంటల్లోనే ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు సిద్దిపేట సీపీ బి.అనురాధ తెలిపారు. శనివారం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఆమె వివరాలు తెలియజేశారు. మర్కూక్ పీఎస్ పరిధిలోని కర్కపట్లలో బీహార్ రాష్ట్రానికి చెందిన తబ్రీజ్ ఆలం 8 సంవత్సరాల కుమారుడు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నాడు. రోజు మాదిరిగానే పాఠశాలకు వెళ్లిన బాలుడు తిరిగి ఇంటికి రాకపోయే సరికి తండ్రి తబ్రీజ్ ఆలం మర్కూక్ పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఎస్సై మధుకర్‌రెడ్డి సీసీ కెమెరాలను చూడగా.. ఓ వ్యక్తి బాలుడిని తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. వెంటనే తండ్రి తబ్రీజ్ ఆలంకు ఓ గుర్తు తెలియని నెంబర్ నుంచి ఫోన్ చేసి నీ కొడుకును విడిచి పెట్టాలంటే రూ.15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని.. దీంతో హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్, రైల్వే పోలీసుల సహకారంతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర ఉన్నాడని గుర్తించి బాలుడిని రక్షించి నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కిడ్నాప్ చేసిన నిందితులు బీహార్ రాష్ట్రానికి చెందిన అనూప్ చౌదరి, జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన చందన్ కుమార్ దాస్, అస్సాం రాష్ట్రానికి చెందిన మేఘనాథ్ కరుణాకర్‌గా గుర్తించారు. తబ్రీజ్ ఆలంకు ప్రధాన నిందితుడు అనూప్ చౌదరికి పని చేసే ప్రదేశంలో డబ్బుల కోసం వచ్చిన మనస్పర్థల కారణంగా బాలుడిని కిడ్నాప్ చేసినట్లు సీపీ తెలిపారు. మూడు గంటల్లోనే కేసును ఛేదించిన సీఐ, ఎస్సై, సిబ్బందిని సీపీ అనురాధ రివార్డుతో సత్కరించారు.

విద్యార్థులకు షూ పంపిణీ

కొండపాక(కుకునూరుపల్లి), ఏప్రిల్ 20 : దివంగత మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ సైదయ్య మనువడు వేణుగోపాల్ కుమారుడు గజ్వేల్ ధృవ మొదటి పుట్టినరోజును పురస్కరించుకొని గజ్వేల్ సైదయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయవరం మండల ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు రూ.25వేల విలువ గల షూను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షూ పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే సైదయ్య కుటుంబ సభ్యులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మాజీ ఎమ్మెల్యే సైదయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రణాళికా బద్ధంగా చదవాలి

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 20: విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదవాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వీరేందర్ అన్నారు.సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్‌లో ప్రేరణ తరగతులను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు విషయ పరిజ్ఞానం, నిబద్ధత, వ్యక్తిగత ప్రణాళికతో కష్టపడితే విజయం తథ్యమన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ అధికారి సరోజ, స్టడీ సర్కిల్ డైరెక్టర్ కృష్ణదయా సాగర్, సిబ్బంది పాల్